# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్

శనివారం 29-11-2025 పేజీలు : 11


## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



6 లో..

# అభ్యర్థుల ఎంపికపై కుస్తీ




- మొదటి విడత నామినేషన్లకు నేడే గడువు
- పల్లె ఓట్లపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఫోకస్
- పల్లెల్లో రిజర్వేషన్ల లెక్కలతో ఆశావహులపై చర్చ
- మద్దతు కోసం ఆశావహుల ప్రయత్నాలు
- ముఖ్య నేతలతో ఆయా పార్టీల అధిష్టానాల చర్చలు

వరంగల్, నవంబర్ 28 :

పంచాయతీ ఎన్నికల పోరులో మొదటి విడత నామిషన్ల గడువు శనివారంతో ముగుస్తుంది. దీంతో రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కుస్తీ పడుతున్నాయి. ఎన్నికల కమిషన్ మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో గురువారం మొదటి విడత ఎన్నికలకు నామిషన్ల స్వీకరణ ప్రారంభించారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లా పల్లెల్లో ఎన్నికల కోలాహలం ఏర్పడింది. ఆశావహుల్లో ఎవరు నిలబడతారు, ఎవరు గెలుస్తారనే చర్చ గ్రామీణుల్లో జోరుగా సాగుతోంది. ఇదే క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ, విపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తాజా రిజర్వేషన్ల ప్రకారం, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులపైన పార్టీల నేతలు ఫోకస్ పెంచారు.  జనరల్ బీసీ రిజర్వుడు స్థానాల్లో ఆశావహుల నుంచి గట్టి పోటీ ఉండగా, ఎస్టీ ఎస్సీ పోటీ తక్కువగానే కనిపిస్తోంది. దీంతో అభ్యర్థులు ఎంపికపై, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మండల నాయకులు జాబితాలు సిద్ధం చేస్తున్నారు. ఆశావహులు పార్టీల మద్దతు కోసం నేతల చుట్టూ తిరుగుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జోష్ పెంచాయి. పోటీకి దూరంగా ఉన్న వాళ్లు సైతం మళ్లీ అనుకూలంగా రిజర్వేషన్లు ఉన్నవారు పోటీకి ముందుకు వస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక కష్టంగా మారే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపితేనే రాబోయే పరిషత్, బల్దియా ఎన్నికల్లో సులువుగా నెగ్గుకురావచ్చని భావిస్తున్నారు.

## చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి



## బంగారం ఇస్తానని  ప్రజలను మోసం చేసిన భార్యాభర్తలు అరెస్ట్

పాలకుర్తి నవంబర్ 28/ ప్రజా జ్యోతి/

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సింగపురం గౌరమ్మ, ఆమె భర్త సింగపురం వెంకటయ్యలు బంగారం దొరికింది మీకు ఇస్తానని డబ్బులు ఇస్తే అందులో కొంత బంగారం ఇస్తానని ప్రజలను నమ్మించి  మోసం చేసారని వీరిపై గతంలో పలు కేసు లు కూడా ఉన్నాయన్నారు వీరు బొమ్మగాని పద్మ  వద్ద 4,74 ,000 రూపాయలు, మంద రజిత వద్ద 6,07,000 / గాదం జయ  వద్ద 5,93 100/ లు, జఫర్గఢ్ మండలం

మిగతా 3లో...



# సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన సీనియర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 28:**
జఫర్ గడ్ మండలం రఘునాథ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీ లో గత 32సంవత్సరాల నుండి ఎన్ని ప్రభుత్వాలు మారిన మొక్కవోని ధైర్యం తో అనేక అటు పోటులని ఎదుర్కొని నికర్సన కాంగ్రెస్ కార్యకర్త గా నిలబడి ముఖ్య మంత్రి రేవంతన్న, మన కడియం శ్రీహరి ల సహకారం తో నా ఆత్మీయ గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుంది అని ఆశా భావం వ్యక్తం చేస్తూ, తొంబై శాతం నా గ్రామ అన్ని కుల సంఘాల పెద్దల ఆశీర్వాదం తో నేను



తప్పకుండా విజయం సాధిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి యాదగిరి ఎడ్ల నర్సయ్య సూర సమ్మయ్య ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ఇస్తానని ప్రజలను మోసం చేసిన భార్యాభర్త లు అరెస్ట్

**పాలకుర్తి నవంబర్ 28/ ప్రజా జ్యోతి/**
మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సింగపురం గౌరమ్మ, ఆమె భర్త సింగపురం వెంకటయ్యలు బంగారం దొరికింది మీకు ఇస్తానని డబ్బులు ఇస్తే అందులో కొంత బంగారం ఇస్తానని ప్రజలను నమ్మించి మోసం చేసారని వీరిపై గతంలో పలు కేసు లు కూడా ఉన్నాయన్నారు వీరు బొమ్మగాని పద్మ వద్ద 4,74 ,000 రూపాయలు, మంద రజిత వద్ద 6,07,000 / గాదం జయ వద్ద 5,93 100/ లు, జఫర్గడ్ మండలం కోణాచలం గ్రామం లో నలుగురు మహిళల వద్ద సుమారు 15 లక్షల రూపాయల వరకు బంగారం ఇస్తానని ఇదే విధంగా మోసం చేసారన్నారు. గూడూరుకు చెందిన మంద రజిత ఫిర్యాదు మేరకు వీరిపై ఎస్సై డి పవన్ కుమార్ కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ పంపినట్లు వారు తెలిపారు. ఇంక ఎవరైనా ప్రజలను మోసం చేసే ఉద్దేశంతో అక్రమంగా




బంగారం దొరికిందని ప్రజల వద్ద నమ్మించి మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు నూనెల నర్సయ్య యాదవ్

**సంగెం,నవంబర్28(ప్రజాజ్యోతి):**
మండలంలోని మొండ్రాయి(గొల్లపల్లి)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు నూనెల నర్సయ్య శుక్రవారం రోజున పోలింగ్ బూత్ అధ్యక్షులు దాసరి నరేష్ మండల కార్యదర్శి దాసరి కుమారస్వామి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరగా బీజేపీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం పార్టీ కోసం కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి,పరకాల మున్సిపల్ కౌన్సిలర్ ఆర్పి జయంతి లాల్,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,గీసుకొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్,దామేరా మాజీ సర్పంచ్



శ్రీరామ్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్,పరకాల టౌన్ అధ్యక్షులు గాజుల నిరంజన్,దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజకుమార్,అసెంబ్లీ నాయకులు ముల్క ప్రసాద్ వెంకన్న జక్కు చేరాలు బెజ్జంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జడ్పిహెచ్ఎస్ లింగాపురం విద్యార్థుల ప్రతిభ

**చెన్నారావుపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**
ఈనాటి జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విభాగంలో ప్రభుత్వ పాఠశాల తరపున జడ్పీహెచ్ఎస్ లింగాపురం విద్యార్థులు మొదటి బహుమతి మొదటి బహుమతి గా పదో తరగతి విద్యార్థిని అక్షిత, 9వ తరగతి నుంచి రిషి 8వ తరగతి నుంచి వర్షిని మొదటి బహుమతిసాధించి రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడినారు. దీనికి గైడ్ టీచర్ గా జి ఇంద్ర కరుణాకర్ రెడ్డి సార్, మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ గా అనిల్ కుమార్ చౌదరి కన్వధార వ్యవహరించారు. వీరికి మన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు చేతుల మీదగా సర్టిఫికెట్స్ మరియు బహుమతి నీ అందజేశారు .ఈ



కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సుధాకర్ సార్ గౌరవాధ్యక్షులు భాస్కర్ సార్ స్థానిక నర్సంపేట మండల ఎంఈఓ సారయ్య ఇతర మండల కన్వీనర్లు, మరియు 30 పాఠశాల నుంచి వివిధ మండలాల విద్యార్థులు పాల్గొని వారి నుంచి ముగ్గురిని సెలెక్ట్ చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు ఈ సందర్భంగా జెడ్పీఎస్ఎస్ లింగాపురం ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్బుస్ సలీం ని ,మరియు గైడ్ టీచర్స్ మరియు ఇతర సిబ్బందిని డిఇఓ అభినందించారు వీరికి వరంగల్ శాఖ మండల శాఖ తో కలిసి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి

**వరంగల్ సిటీ, నవంబర్ 28(ప్రజాజ్యోతి):**
మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి నీ పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ములుగు రోడ్ లో గల పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ జ్యోతి బాపులే సమాజ సేవకు మెచ్చిన ప్రజలు అయనకు మహాత్మా అనే బిరుదు ఇచ్చారని అన్నారు. సమాజంలో సగభాగమైన స్త్రీలకు విద్యను అందించిన మహనీయుడు, మానవ హక్కుల ప్రదాత, బ్రాహ్మణిజంలో ఉన్న తంతును తెలియజేయుటకు తృతీయ రత్న అనే నాటకాన్ని రచించి ప్రజలను చైతన్యపరిచారాని అన్నాడు. ఈ కార్యక్రమంలో బొమ్మల అంబేద్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి జన్మదిన వేడుకలు

**- ఏవీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆనందోత్సాహాల నిర్వహణ**

**వరంగల్ సిటీ, నవంబర్ 28(ప్రజాజ్యోతి):**
ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగింది. డాక్టర్ నాగబండి నరసింహారావు సభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆచార్య చందా కాంతయ్య 80 ఏళ్ల క్రితం పేద విద్యార్థుల కోసం ఈ సంస్థను స్థాపించిన మహనీయుడని అన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయకుమార్ మాట్లాడుతూ మా నాన్నగారు నడిచిన దారిలో నడుస్తూ సంస్థ యొక్క మనుగడకు, విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు అనుక్షణం సహాయం చేస్తూనే ఉంటామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు వందేమాతరం రవీందర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన విద్యార్థులకు చేయూతనిచ్చి నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తు తరాల వారికి నిర్ణయాత్మకమైన లక్ష్యాన్ని చేరుటకు ప్రయత్నం చేస్తున్నామో, ఈ ఏవీవీ విద్యాసంస్థలు కూడా అట్లాగే నిండైన ప్రయత్నం చేస్తున్నామన్నారు. నగరంలోని పిల్లలందరూ ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు ఏవీవీ మారుపేరు అన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజేందర్ రెడ్డి నేటి విద్యార్థులకు కావలసిన తీరులో అనేక విషయాలను క్షుణ్ణంగా వివరిస్తూ అందజేస్తూ నేటి మన విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏవీవీ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి వాసుదేవులు మాట్లాడుతూ ఏ పేద విద్యార్థి మన కళాశాలలో చేరిన మనము ఎంతో శ్రమించి వారికి ఉత్తమమైన విద్యలు అందించుటకు మాఆధ్యాపక బృందం నిరంతనం శ్రమిస్తున్నదన్నారు. వ్యవస్థాపక జన్మదినోత్సవము సందర్భమున విద్యార్థులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, పుర ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల బృందం పాల్గొని విజయవంతం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల చేత స్వర్ణ పతకములు అందజేయబడినవి. రాబోయే రోజులలో విద్యార్థులందరూ జాతి నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరుకున్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమములు సభికులను అలరించినవి.



# కొత్తపల్లి గోరి వద్ద చెట్టుకు ఢీకొని ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి మృతి



ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 28: కొత్తపల్లి గోరి మండలం లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని మోరే దేశపతి అను వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ములుగు నుండి కొత్తపల్లి గోరి మధ్యలో కొత్తపల్లి గోరి స్మశాన వాటిక దాటగానే మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు గుద్దుకొని పడిపోయి చనిపోవడం జరిగింది. మృతుని వివరాలు మోరే దేశపతి వయస్సు 28 సంవత్సరాలు కులం ముదిరాజ్, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, గ్రామం చర్లపల్లి, నడికుడ మండలం, హనుమకొండ జిల్లా గా తెలిసింది.అలాగే మోరే దేశపతి స్నేహితుడు రాజ్ కుమార్ కు తలకు గాయాలు తగిలి చేతి విరగడం జరిగినది వెంటనే పరకాల ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగినది.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు కావాలి

### గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు ఉండాలి

### జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ ఐఎఫ్ఎస్



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా నియామకమైన రవి కిరణ్ కు కలెక్టర్, అదనపు కలెక్టర్ మొక్కలను అందించి స్వాగతం పలికారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు ఉండాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రవి కిరణ్ ఐ.ఎఫ్.ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రవి కిరణ్ ఐఎఫ్ఎస్, ఎన్నికల పరిశీలకులు, కమిషనర్, ఈ.ఎస్.డి, మీసేవ విచ్చేసి కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ, నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, బ్యాలట్ బాక్సు, రవాణా, జోన్లు, రూట్, అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలు పూర్తిస్థాయి పారదర్శకతతో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా పాటించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరు శిక్షణ పూర్తి చేసుకొని ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ మాధురి షా, ఇంచార్జి డీపీవో, డిఆర్డీఓ వసంత, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్, మెటీరియల్, ట్రాన్స్పోర్ట్, తదితర అంశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి

### - నామినేషన్ పత్రంలో ఖాళీలు ఉంచకూడదు - ములుగు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని , నామినేషన్ పత్రంలో ఖాళీలు ఉంచకూడదని క్రింది సూచనలు పాటించాలని ములుగు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ దాఖలుపై పలు సూచనలు చేశారు. 1.నామినేషన్తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలి. ఎవరైనా అభ్యర్థి నామినేషన్తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5 గంటలలోపు దాఖలు చేయాలి.డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ,నోటరీ కానీ అవసరం లేదు2.అన్ని నిలువు వరుసలనుపూరించాలి.ఏకాలమ్ను ఖాళీగా ఉంచకూడదు.ఏదైనా వస్తువుకుసంబంధించిఅందించడానికిసమాచారంలేకుంటే,సంద ర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలి.3.స్వీయ-డిక్లరేషన్ టైప్ చేయాలి లేదా స్పష్టంగా మరియు చక్కగా వ్రాయాలి.అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని పూర్తిగా నింపవలసి ఉంటుంది.ఎక్కడ ఖాళీలు ఉంచకూడదు.4.పోస్టల్,బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థినూతనబ్యాంకుఖాతాతప్పనిసరిగాతీసుకోవాలి.5.ఎస్సీ,ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలి.6.సర్పంచ్,వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.ఈ సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు పాటించాలని డిపిఓ పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు పుల్ల ప్రతాప్ ఎంపిక



**చిట్యాల( ప్రజా జ్యోతి ) నవంబర్ 28,** మండల కేంద్రానికి చెందిన పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్ కు ఎంపికైనట్లు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మను తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేస్తూ , కళారంగాల్లో గాయకుడిగా రచయితగా సమాజంలో జరుగుతున్న అనేక విషయాలపై ప్రత్యేక కృషి చేస్తు విశిష్ట సేవలు అందిస్తున్న పుల్ల ప్రతాప్ సేవలను గుర్తించి కాకతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఢిల్లీలో పంచశీల ఆశ్రమంలో జరగబోయే 41 వ జాతీయ అంతర్జాతీయ సదస్సులో డిసెంబర్ 12న జాతీయ అంతర్జాతీయ ప్రముఖులచే ఈ అవార్డును అందిస్తున్నట్లు డాక్టర్ జితేందర్ మను తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఫణీంద్రరెడ్డి

### నామినేషన్ కేంద్రాల పరిశీలన

**గణపురం(ప్రజాజ్యోతి నవంబర్28):** నామినేషన్లప్రక్రియపారదర్శకంగానిర్వహించాలనిరాష్ట్రఎన్నికలఅబ్జర్వర్ ఫణీంద్రరెడ్డి అన్నారు.మండలంలో జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఫణీంద్రరెడ్డి (ఐఎఫ్ఎస్) శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, టెంట్, కూర్చునేందుకు బెంచీలు, విద్యుత్, ఫ్యాన్లు, టాయిలెట్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని, ప్రజలు భయాందోళన లేకుండా స్వేచ్ఛగా ఓటింగ్లో పాల్గొనేలా భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ స్థితి గతిని మార్చిన దీక్షా దివస్

### దీక్షా దివస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.



**చెన్నారావుపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణాలను లెక్కచేయకుండా దీక్ష చేపట్టిన నవంబర్ 29- 2009 రోజును పురస్కరించుకుని చెన్నారావుపేట మండలంలో ఉదయం 9:00 గంటలకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు... బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ...చరిత్రలో నిలిచిపోయేది దీక్షా దివస్ తెలంగాణ సాహిత్య-సాంస్కృతిక పునరుజ్జీవనానికి కొత్త ఊపిరి ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. దశాబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం మెడలు వంచి తెచ్చిన అజేయ శక్తి కేసీఆర్ అని స్థానిక సంస్కృతి జానపదం బతుకమ్మ బోనాలకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చినా వ్యక్తి ఆయనేనని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన నాయకత్వం కేసీఆర్ ది అని పేర్కొన్నారు.కావున సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కమిటీ సభ్యులు, మండల క్లస్టర్ బాధ్యులు, మాజీ మండల ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ మెంబర్లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**సంగెం,నవంబర్28(ప్రజాజ్యోతి):** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి(కన్నేస్వామి)ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దీక్ష దివాస్ వాల్ పోస్టర్ ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, నవంబర్ 28.**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన (దీక్షా దివాస్)నవంబర్ 29 నీ రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం కోసం భవిష్యత్ తరాలకు పోరాట స్ఫూర్తిని చాటడం కోసం బి.ఆర్.ఎస్.వి.జిల్లా నాయకులు కొల్లోజు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి హాజరై పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో కెసిఆర్ గారు తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో సకలజనులను ఒక్క తాటి మీదికి తీసుకొచ్చి వివిధ సంఘాల నాయకులను విద్యార్థి నాయకులను ఏకం చేసి స్వరాష్ట్రాన్ని




సాధించడంలో అలుపెరుగని పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి వివిధ మండలాల విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది..

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్29 :**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయడం జరిగిందని రాజేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ కాంగ్రెస్ పార్టీ



యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం మండల నాయకులు రౌతు వెంకన్న చిలువేరు ఉదయాకర్ ఇంజపెల్లి రవికుమార్ బండి శీను మూల రఘు చిలువేరు విద్యాసాగర్ బండి రంజిత్ జన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెండవ రోజు 8 నామినేషన్ల దాఖలు

## నేడు శనివారం పూర్తికానున్న నామినేషన్ల ప్రక్రియ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్28 :**
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా 17 సర్పంచ్ స్థానాలకు గాను మొదటి రోజు ఆరు నామినేషన్లు దాఖలు కాగా శుక్రవారం రెండవ రోజు 8 నామినేషన్లను సమర్పించినట్లు ఎంపీడీవో ఎల్ భాస్కర్ తెలిపారు. అలాగే 158 వార్డు స్థానాలకు రెండు రోజులు కలిపి 14 నామినేషన్లు దాఖాలైనట్లు ఆయన తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉందని తెలిపారు. నేడు శనివారం నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది.



# నల్లబెల్లిలో సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## ఎంపీడీవో డాక్టర్ జె. శుభనివాస్

**నల్లబెల్లి/నవంబర్ 28(ప్రజాజ్యోతి):**
2025సంవత్సరానికి సంబంధించిన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను ఎంపీడీవో డాక్టర్ జె. శుభనివాస్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు.అయన తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుంది. డిసెంబర్ 3న నామినేషన్ల పరిశీలనతో పాటు చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. డిసెంబర్ 4న అప్పీల్ దాఖలు చేసుకునే అవకాశం ఉండగా, 5న అప్పీల్స్ పరిష్కారానికి గడువు నిర్ణయించారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణతో పాటు తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు.డిసెంబర్14నపోలింగ్నిర్వహించబడుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.మండలవ్యాప్తంగా 9 క్లస్టర్లలో నామినేషన్ కేంద్రాలు ఎంపీడీవో వివరాల ప్రకారం మొత్తం 9 క్లస్టర్లలో నామినేషన్



కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్లబెల్లి జీపీ కార్యాలయంలో: నల్లబెల్లి, కొండయిల్‌పల్లి, లెంకలపల్లి. రేలకుంట జీపీలో: రేలకుంట, నందిగామ. రంగాపూర్ జీపీలో రంగాపూర్, ముచ్చింపుల, ధర్మారావుపల్లి, ముచ్చింపుల తండ.రామతీర్థం జీపీలో రామతీర్థం, అర్వయ్యపల్లి, అర్షనపల్లి, దస్తగిరిపల్లి. కన్నారావుపేట జీపీలో కన్నారావుపేట, బుచ్చిరెడ్డిపల్లి, శనిగరం.గోవిందపురం జీపీలో గోవిందపురం, మూడు చెక్కలపల్లి, కొండాపురం.రాంపూర్ జీపీలో రాంపూర్, మేడపల్లి, ఆసరవెల్లి, గొల్లపల్లి.నారక్కపేట జీపీలో నారక్కపేట, గుండ్లపహాడ్, బజ్జు తండా.రుద్రగూడెం జీపీలో రుద్రగూడెం, మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి పై కేంద్రాలలోనే నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో డాక్టర్ జె. శుభనివాస్ స్పష్టం చేశారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 28):**
పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ రాజీరు (68) కు గత నాలుగు సంవత్సరాల క్రితం తన భార్య చనిపోయింది. అప్పటి నుండి ఒక్కడే వ్యవసాయం చేసుకుంటున్నాడు. భార్య చనిపోయినప్పటి నుండి మానసికంగా బాధపడుతూ ఉండేవాడని శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి కింద పడి ఉండగా కుటుంబ సభ్యులు గమనించి పరకాల ప్రయివేట్ హాస్పిటల్ కు తరలించే క్రమంలో మృతి చెందాడు. మృతుని కొడుకు శ్రీరామ్ రఘుపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవ పంచనామా నిమిత్తం చిట్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు మృతదేహన్ని తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# రాయపర్తి సర్పంచ్ అభ్యర్థిగా సయేంద్ర బిక్షపతి నామినేషన్



**రాయపర్తి నవంబర్ 28 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తిమండలంలోని మండల కేంద్రమైన రాయపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం గారే సయేంద్ర బిక్షపతి నామినేషన్ దాఖలు చేశారు.శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.ముందుగా డప్పు చప్పులతో ర్యాలీ గా వచ్చి తన అనుచరులతో కలసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.ం

# సీఎం సభస్థలిని పరిశీలించిన

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

**నర్సంపేట నవంబర్ 28 నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 5న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైన నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట పట్టణంలోని పాఖాల రోడ్డులో మెడికల్ కాలేజీ ఆవరణలోని స్థలాన్ని బహిరంగ సభ కోసం పరిశీలించారు. అదే విధంగా మరో రెండు స్థలాలను కూడా పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి,ఆర్డీఓ ఉమారాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కోటగుళ్లను సందర్శించిన అమెరికన్ దేశస్థుడు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్28:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శుక్రవారం అమెరికా దేశానికి చెందిన స్టర్ట్ ఫ్రీమాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఆలయ విశిష్టతను అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనకు వివరించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన

**బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు**

**నల్లబెల్లి/ నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన గూడూరు శ్రీనివాస్ తండ్రి హనుమంతు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు హనుమంతు కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గండు శ్రీధర్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటోందని. కష్టసుఖాల్లో తోడుగా నిలబడటం పార్టీ ధర్మం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాములు, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు జంగిలి వెంకట్ రాజు, మాజీ ఉపసర్పంచ్ క్రిష్టోజు బ్రహ్మచారి,



నాయకులు చెట్టుపల్లి దామోదర్, హింగే లింగమూర్తి, కొల్లూరి శంకర్రావు, పూరెల్ల మల్లయ్య, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ల ఎన్నికలకు రెండవ రోజు దాఖలైన నామినేషన్ల వివరాలు

**రాయపర్తి,నవంబర్28, ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయితీల ఎన్నికలు మొదటి విడతలో విడతలో భాగంగా రెండవ రోజు శుక్రవారం మండలంలోని 40 గ్రామపంచాయతీలలో 40 సర్పంచులకు గాను 39 నామినేషన్లు దాఖలు అయినాయని, నిన్న ఈరోజు కలిపి మొత్తంగా 84 నామినేషన్ వచ్చాయని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్లలో మొత్తం 342 గాను ఈరోజు 58 నామినేషన్లు దాఖలైనాయని మొత్తంగా వార్డ్ మెంబర్లకు నిన్న ఈరోజు కలిసి 66 దాఖలు అయినట్లు ఎంపీడీవో కిషన్ తెలిపారు. ఎన్నికలు మొదటి విడతలో భాగంగా రెండవ రోజు శుక్రవారం మండలంలోని 40 గ్రామపంచాయతీలలో 40 సర్పంచులకు గాను 39 నామినేషన్లు దాఖలు అయినాయని, నిన్న ఈరోజు కలిపి మొత్తంగా 84 నామినేషన్ వచ్చాయని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్లలో మొత్తం 342 గాను ఈరోజు 58 నామినేషన్లు దాఖలైనాయని మొత్తంగా వార్డ్ మెంబర్లకు నిన్న ఈరోజు కలిసి 66 దాఖలు అయినట్లు ఎంపీడీవో కిషన్ తెలిపారు.

# ప్రమాదాలను నివారించాలి జాగ్రత్త చర్యలు తీసుకోండి

**-ఎన్ హెచ్ రోడ్ , ఫ్లై ఓవర్ ల మీద పక్కాగా లైటింగ్, హెచ్చరిక బోర్డు ల ఏర్పాటు**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రోడ్ ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులు తీసుకోవాలిసిన చర్యల పైన సంబంధిత అధికారులతో కలెక్టర్ శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు పోలీసు, రవాణా, జాతీయ రహదారుల శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చాగల్ నుండి నిడిగొండకి వెళ్ళేటప్పుడు తీసుకునే యూ టర్న్ వద్ద లైటింగ్, హెచ్చరిక బోర్డు లు , ఎన్ హెచ్ రోడ్ మధ్యలో గల డివైడర్ లలో లైటింగ్ అలాగే ఆర్ అండ్ బి అధికారులతో ఇన్స్పెక్షన్ చేసి యశ్వంత్ పూర్ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్ ని పెంచాలని, లైటింగ్ లేని చోట వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని, ఎన్ హెచ్ 163 మీద ఆర్టీసీ వారు ప్రయాణికులు దిగేందుకు గాని, ఎక్కడానికి గాని బస్సులు ఆపకూడదని కలెక్టర్ ఈ సందర్భంగా వివిధ శాఖల వారికి పలు ఆదేశాలు జారీ చేసారు. రోడ్డుప్రమాదాలు జరిగే వివిధ ప్రాంతాలలో ఏమేమి



చేయాలో కలెక్టర్ క్షుణ్ణంగా చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు మళ్ళీ నిర్వహించే సమావేశం నాటికి వివిధ శాఖల అధికారులు వారి వారిశాఖ తరపున ఎలాంటి చర్యలు తీసుకున్నారోపూర్తి వివరాలతో నివేదికలను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, నేషనల్ హైవే, మున్సిపల్, ఆర్టీసీ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఒత్తిడిలేని వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేసుకునేలా చేయాలి

**- ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంకేశ్వర్ ఐపీఎస్**

**పర్వతగిరి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని 33 గ్రామ పంచాయితీ లకు తొమ్మిది ఎన్నికల నామినేషన్ క్లస్టర్లను అధికారులు ఏర్పాటు చేయగా ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంకేశ్వర్ ఐపీఎస్, మామునూరు ఏసిపి వెంకటేశ్వర్లు పర్వతగిరి సీఐ రాజగోపాల్ తో కలిసి పలు క్లస్టర్లను సందర్శించారు. నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలకు భద్రత, సమన్వయ




చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అభ్యర్థులు ఒత్తిడిలేని వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేసుకునేలా చేయాలని, పోలింగ్ అధికారులు సమన్వయం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాజ్యోతిరావు బాపు పూలే వర్ధంతి వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,నవంబర్ 28.** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు ఎస్కే సాగర్ ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి వేడుకలు నిర్వహించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమక్షంలో జ్యోతిరావు బాపు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా వారికి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. జ్యోతిరావు పూలే ఆశయాలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ కొనసాగిస్తుంది వారి ఆశయాలను నిలబెట్టడంలో తెలంగాణ రాజాధికా పార్టీ ముందుంటుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు ఎస్కే సాగర్ అన్నారు జ్యోతిరావు పూలే గారు ఒక ఆదర్శనీయమైన వ్యక్తి అత్యంత బడుగు బలహీన వర్గాల చెందినవారికి విద్యను అందించడం కోసం అనేకమైన పోరాటాలు చేసి ఈరోజు సమాజం ఇంత స్వేచ్ఛగా నిలబడుతుంది అంటే దానికి కారణం జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే గారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నది ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సామల శ్రీలత. జిల్లా నాయకులు సంపత్, మామిడి శ్రీకాంత్,గంధం రాకేష్, కళ్యాణ్,శ్రీను, జస్వంత్, శ్రీధర్, చంద్రశేఖర్, అశోక్, రాంబాబు,శ్రీకాంత్, వివేక్, వద్దే శ్రీను, తదితరులు జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ముఖ్యం

**- డాక్టర్ దీప్తి**




**మహాముత్తారం,నవంబర్ 28, ప్రజాజ్యోతి:** ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ముఖ్యమని మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దీప్తి అన్నారు. శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో మహాదేవపూర్ ఐసిటిసి,ఎస్ఎస్ కె ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు,వ్యాప్తి విధానాలు, నివారణ చర్యలు తదితర అంశాలపై ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కల్పించారు. సంపూర్ణ సురక్ష కేంద్రం కార్యక్రమం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రత్యేక అధికారిని పుణ్యవతి, ఉపాధ్యాయులు రమ్య, చైతన్య,ఎస్ ఎస్ కె ఔట్రీచ్ వసంత, ఎల్ టి రాధారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

**పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకె వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని, పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా స్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు శు క్రవారం స్థానిక సాన్ మారియా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ కన్వీనర్, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా విద్యాధికారి పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ఎంచుకున్నటువంటి థీమ్,సబ్ థీమ్లు అభిరుచులకు తగ్గట్టుగా ఈ కాలానికి, మన దేశానికి అవసరమైనటువంటివిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కేవలం సైన్స్ చదవడం కాకుండా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని ఇంకా పెంపొందించుకోవాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్న ఏఐ ఆప్స్( చాట్ జిపిటి, జెమిని) ద్వారా ఎటువంటి సమాచారాన్ని అయినా సరైన సూచనలు ఇచ్చి మనం పొందగలిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని మంచికి ఉపయోగించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని మంచి భవిష్యత్తు పొందాలని సూచించారు. పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని మన పాఠశాల విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్ పొందే అవకాశం కల్పించిందని తమ వద్ద ఉన్నటువంటి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఉపాధ్యాయుల సహకారంతో ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలాకి సంబంధించిన బోధన వీడియోలు వీక్షించాలని, కాలాన్ని వృధా చెయ్యరాదని, స్మార్ట్ ఫోన్ ను మంచి పనులకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పిల్లలను సైన్స్ కి సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్ అడిగి వారి సామార్థ్యన్ని పరీక్షించారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులని కలెక్టర్ ప్రశసించారు. అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తమ తమ అభిరుచి, ఆసక్తి అనుగుణంగా తమ కోర్సు ఎంచుకొని జీవితంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఇందుకు గాను ఉన్న సౌకర్యాలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రదర్శన గదులలోని ప్రాజెక్టలని అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించి వీక్షించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, పరికరాలను వీక్షించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సైన్స్ ఫెయిర్ 333, ఇన్స్పైర్ 77 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి , సైన్స్ అధికారి ఉపేందర్ , సైన్స్ ఫెయిర్ కో కన్వీనర్ ఏఎంవో శ్రీనివాస్ , సైన్స్ ఫెయిర్ జాయింట్ కన్వీనర్ ఎంఈఓ శంకర్ రెడ్డి, ఏసీజి రవి కుమార్ , సీఎంఓ నాగరాజు , ఏ ఎస్ సి శ్రీకాంత్ రెడ్డి , డిసిపి సెక్రటరీ చంద్రబాన్ , పాఠశాల కరస్పాండెంట్ జగన్ మోహన్ రెడ్డి, మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు హాజరయ్యారు.

# రైతుల సంక్షేమం కోసమే కొత్త విత్తన చట్టం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** రైతుల సంక్షేమం కోసమే కొత్త విత్తన చట్టమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన "నూతన విత్తన చట్టం %-% 2025" ముసాయిదాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన విత్తన చట్టం రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రధాన లక్ష్యమని, అందిన సూచనల ఆధారంగా ముసాయిదాను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. మార్కెట్లో లభిస్తున్న విత్తనాల నాణ్యతను క్రమబద్ధీకరించడం, రైతులకు గిట్టుబాటు ధరల్లో మంచి విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, నకిలీ విత్తనాలు, నాసిరకం విత్తనాల అమ్మకాన్ని అరికట్టడం, రైతులు నష్టపోకుండా చూడటం, నవకల్పనను ప్రోత్సహించడం, విత్తనాల పరంగా ప్రపంచ రకాలను రైతుల చెంతకు చేర్చే ఉద్దేశంతో విత్తనాల దిగుమతిని సరళతరం చేయడంతో పాటు విత్తనాల సరఫరా వ్యవస్థల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని ప్రవేశపెట్టడం ద్వారా రైతుల హక్కులను కాపాడాలనే అంశాలను బిల్లులో పొందుపరిచారన్నారు. నూతన విత్తన చట్టం %-% 2025 ముసాయిదాలోని ప్రధాన నిబంధనలు రైతుల హక్కులు, విత్తన నాణ్యత నియంత్రణ, నమోదుతప్పనిసరి విధానం, ధర నియంత్రణ, శిక్షా చర్యలు వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది.నూతన విత్తన చట్టం %-% 2025లోని ముఖ్య నిబంధనలు : విత్తనాల నమోదు తప్పనిసరి, పరిశీలన మరియు పరీక్షలు, ధ్రువీకరణ మరియు ధర నియంత్రణ, శిక్షలు కఠిన చర్యలు, చట్ట రూపకల్పనకు కారణాలు: నాసిరకం, నకిలీ విత్తనాల సమస్యలను పూర్తిగా నిర్మూలించడం. దేశవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల సరఫరాను బలోపేతం చేయడం. రైతుల హక్కులను చట్టబద్ధం చేసి వారికి రక్షణ కల్పించడం. విత్తన దిగుమతులను సరళీకరించి మంచి విత్తనాలను అందుబాటులోకి తేవడం. విత్తనాల నాణ్యత, లేబులింగ్, ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయడం. పాత విత్తన చట్టం (1966) లోని లోపాలు (ట్రూత్ ఫుల్ లేబుల్) విత్తనాలపై నియంత్రణ లేకపోవడం. విత్తనాల నమోదు తప్పనిసరి కాకపోవడం. నాణ్యత లోపాలు, నకిలీ విత్తనాలకు శిక్షలు చాలా తక్కువగా ఉండటం. ప్యాకెట్పై పూర్తి సమాచారం ఉండే నిబంధన స్పష్టంగా లేకపోవడం. రైతులకు నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లింపు నిబంధన లేకపోవడం. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఉమారెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని , సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారిలు, రైతులు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ సభ్యులు, విత్తన డీలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి

**ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి**

**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**




**నర్సంపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :** సంఘసంస్కర్త, బహుజనుల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జ్యోతి రావు పూలే ప్రాంగణం వద్ద బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి తో పాటు బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓర్సు తిరుపతి మాట్లాడుతూ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశానికే మొదటి గురువు అని కొనియాడారు. బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం మనదేనని దానికోసం మనం ఒకటి అయ్యే సమయం వచ్చిందని కావున జరగబోయే ఎన్నికల్లో బీసీ స్థానాలతో పాటు జల స్థానంలో కూడా బీసీలు పోటీ చేయాలని సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటులో భాగంగా నేను నా వంతుగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలువెత్తు విగ్రహాన్ని ఇస్తానని ప్రకటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బహుజనుల కోసం నిస్వార్థంతో మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అన్నారు. అదేవిధంగా 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఇవ్వడానికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాలతో పాటు జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటీచేయాలని పోటీ చేసే బీసీలను గెలిపించుకునే బాధ్యత బిసి కులాల పైన ఉందని అన్నారు. రాబోయే కాలంలో బీసీలదే రాజ్యాధికారం అని కావున ఇప్పటికైనా బీసీ కులాలుగా వృత్తులు వేరైనా బీసీలమంతా ఒక్కటేనని గుర్తించుకోవాలని అన్నారు. రాష్టంలో జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల పోరాటంలో బీసీ ఎస్సీ ఎస్టీ లు కలిసి పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు నామాల సత్యనారాయణ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు కొల్లూరి లక్ష్మీనారాయణ, ఓర్సు సాంబయ్య, కందికొండ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు జనగాం కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణదీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, బీసీ పవర్ రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు యాదవ్, బీసీ ఆర్టీసీ కన్వీనర్ రవి గౌడ్, బీసీ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక, భేతి భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు మారపాక రమేష్ ముదిరాజ్, ధూపటి మనోహర్ గౌడ్, బీసీ యూత్ నాయకులు దేవోజు హేమంత్, కొయ్యడి సంపత్, సంగినేని లఖన్ ముదిరాజ్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ లు బైండోవర్

**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (నవంబర్ 28):** మండలంలోని ఇస్సి పేట, పాత ఇస్సి పేట గ్రామానికి చెందిన పది మంది రౌడీ షీటర్ లను శుక్రవారం తహసీల్దార్ కర్యాలయంలో తహసీల్దార్ సునీత ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. స్థానిక ఎన్నికల సమయంలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 28.**
శుక్రవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 10 వార్డు 1000 క్వార్టర్స్ వాస్తవ్యులు, సింగరేణి ఉద్యోగి కొండి కుమార స్వామి మరియు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి వెలగందుల శంకరయ్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీ.బి జీ.కే.ఎస్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి రత్నం అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతివేడుకలు

### పూలే విగ్రహ చైర్మన్ విజయగిరి సమ్మయ్య



**మల్హర్, నవంబర్ 28 ప్రజాజ్యోతిః**
అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని కొయ్యూరు పూలే విగ్రహ కమిటీ చైర్మన్ విజయగిరి సమ్మయ్య నాయి అన్నారు. శుక్రవారం మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను మండలంలోని కొయ్యూర్ ప్రదాన సెంటర్ లో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. పూలే అంటరాని తనాన్ని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి పోరాటం చేశారని వారి జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడుతూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లకావత్ సవేందర్, తాజోద్దీన్, బాద్రపు సమ్మయ్య, అక్కినవేని సమ్మయ్య, కటకం శ్రీనివాస్, మారుపాక శ్రీనివాస్, శంకర్ రావు, నరేశ్, తిరుపతి, లచ్చయ్య, మల్లేష్, కమలోద్దీన్, ముకుందం, రవి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సంపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** ః నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మాదన్నపేట ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనం రూ.10 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించగా ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పిఎస్ సిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి, నియోజకవర్గ నాయకులు ముదిరాజ్ కుల సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే టి-యాప్ ద్వారా



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను లింక్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

- డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు
- ఆదివాసీ మహిళల పైన హత్యా యత్నానికి పాల్పడ్డ గిరిజనేతరుల పైన కేసులు పెట్టాలి
- ఆదివాసీల పై దాడులకు పాల్పడుతూ ఉంటే మౌనం వహిస్తున్న అధికారులు - చట్ట బద్ధమైన హక్కును కాలరాస్తే ఉపేక్షించేది లేదు
- గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలి
- రాజకీయ పార్టీలు ఆదివాసీల పక్షాన నిలబడాలి

**వెంకటాపురం,నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీలపై గిరిజనేతరుల దాడులు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. అబ్బాయిగూడెం ఇసుక క్వారీ పెసాచట్ట నిబంధనలకు లోబడి జరుగుతూ ఉంటే స్థానిక గిరిజనేతరులు ఉద్దేశపూర్వకంగా పనులకు అడ్డుపడుతూ అడిగిన ఆదివాసీ మహిళలపైన గత వారం రోజులుగా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ ఉంటే వారిపై చర్యలు కరువయ్యాయని మండిపడ్డారు. శుక్రవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాడికి గురైన ఆదివాసీ మహిళలు కొర్స జ్యోతి,మునీకాంత,ముర్రంవెనకటరమణ,సున్నంకుమారి,నాగమ ణి లను పరామర్శించారు. అనంతరం ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి,పూనెం రాంచందర్,ఉయిక శంకర్,పర్శిక సతీష్,సిద్దబోయిన సర్వేష్,కుచ్చింటి చిరంజీవి,పూనెం ప్రతాప్ మాట్లాడుతూ పెసా చట్టం ప్రకారం 1/3 మెజారిటీ తో గ్రామసభ ఆమోదం పొంది స్వయం ఉపాధి పొందుతూ ఉంటే అర్హత లేని గిరిజనేతరులు భౌతిక దాడులకు పాల్పడడం అన్యాయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు పంచబడ్డాయి అన్నారు. ఎవరి హక్కులు వారు అనుభవించడం న్యాయం అన్నారు. మునికాంత అనే ఆదివాసీ మహిళను బండరాయి తో కొట్టి చంపుతా అని వెంటాడడం పైన ఆదివాసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అన్ని రాజకీయ పార్టీలు గిరిజన చట్టాలను లెక్క చేయకుండా గిరిజనేతరుల పక్షాన ఉండి ఆదివాసీ మహిళల పైన దాడులు చేపిస్తున్నారని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు గిరిజనేతరులను రెచ్చగొట్టి క్వారీ నిర్వహణ పనులను జరుగకుండా



అడ్డుపడాలని,అడ్డువస్తే దాడులు చేయాలనీ ప్రేరేపిస్తూ కుట్ర చేస్తున్నట్టు తెలిపారు. అబ్బాయిగూడెం క్వారీని నడవకుండా ఆపితే ఊరుకునేది లేదని ఆదివాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. క్వారికి,సొసైటీ మహిళలకు పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దాడులకు గురైన ఆదివాసీ మహిళలకు,ఆదివాసీ చట్టాలకు అండగా ఉండాలని అన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. ఇదే అంశంపై రాష్ట్రఎన్నికల కమిషన్ ను కలుస్తామని ఆదివాసీ సంఘాలు వెల్లడించాయి. ఆదివాసీ మహిళలపైన దాడులు చేసి,చట్ట బద్దంగా ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులకు ఆటంకం కలిగించిన వారి మీద ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీజిల్లా ఎస్పీని కోరారు. నల్లకుంట పల్లి,ముర్రవానిగూడెం రెవిన్యూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన గిరిజనేతరుల పైన క్రిమినల్ కేసులుపెట్టి,ఆ భూములను వెనక్కి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అనంతరం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావుకు ఘటనపై ఫిర్యాదు చేసారు. నాయకులుతాటిలక్ష్మణ్,ముర్రం రాజేష్ ముర్రవానిగూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సోమన్న కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ లో చేరిక

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి నవంబరు 28 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారంకొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన మాజీ సర్పంచ్ గుగులోత్ సోమన్న మరియు పార్టీ నాయకులు పుల్ల కల్పన బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు . ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఇంచార్జి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.



# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు-వరంగల్ జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు**

**ఖానాపూర్ /నర్సంపేట నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్, నర్సంపేటలోని ఐ.ఎం.ఎ బిల్డింగ్ హాల్ వేదికగా జనవిజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వి ఎం జయుడు, గౌరవ అధ్యక్షుడు పెండం భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుగులోతు సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు, ఎన్.ఐ.టి ప్రొఫెసర్ హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఈ ఓ రంగయ్యనాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమాజంలో వైరస్ లా పెరుగుతున్న చెడును తుంచివేసే ఆంటీ వైరస్ లా విద్యార్థులు సైన్స్ వైపు నిలబడాలన్నారు. శాస్త్రీయ ఆలోచన పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. మరో ముఖ్య అతిథి సైంటిస్ట్, నీట్ ప్రొఫెసర్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రకృతిని మనం ఎప్పుడూ కాపాడుతామో అప్పుడే ప్రకృతి మనల్ని కాపాడుతుందని మన జీవన విధానం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. విద్యార్థులు వేకువ జామునే నిద్ర లేవడం అలవర్చుకోవడం వల్ల జీవితంలో దేన్నైనా సాధించవచ్చన్నారు. విద్యార్థులు నిరంతరం తమ ఉపాధ్యాయులతో తమ ఆశయాన్ని పంచుకుంటూ,తమ లక్ష్య సాధన దిశగా ప్రయాణించి, ఉన్నత భవిష్యత్ నిర్మించుకోవాలన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్



రఘుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఒక లక్ష్యంతో కృషి చేస్తేనే జీవితంలో ఉన్నత దశకు వెళ్లవచ్చని విద్యార్థులకు సూచించారు. లక్ష్యసాధనపై దృష్టి పెట్టి, చెడు వ్యసనాల బారిన పడకుండా మంచి ప్రవర్తన కలిగి విద్యనభ్యసించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా అతిథులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం లో గెలుపొంది, రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికైన పాఠశాలలు జెడ్.పి.హెచ్.ఎస్ దబీర్ పేట (తెలుగు మీడియం), జెడ్.పి.హెచ్.ఎస్ లింగాపురం (ఇంగ్లీష్ మీడియం), జవహర్ నవోదయ విద్యాలయం, మామునూర్ రెసిడెన్షియల్ పాఠశాల, ఆల్ఫోర్స్ హై స్కూల్ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కన్వీనర్ నవీన్ కుమార్, ఖానాపురం కన్వీనర్ కళ్యాణ్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో లక్ష్మీదేవర - కృష్ణుడి కళ్యాణ మహోత్సవం

**- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క**



**వెంకటాపూర్ నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని నాయక పోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవర - కృష్ణుడి కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకపోడు కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి,లక్ష్మీదేవరవద్దప్రత్యేకపూజలునిర్వహించారు.అనంతర ం లక్ష్మీదేవర యొక్కఆశీస్సులు, ఆశీర్వచనాలు మంత్రి సీతక్కకు అందజేశారు.వారి వెంట మాజీ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి,గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నోజు శ్రీనివాస్, నాయకులు మిల్కూరి ఐలయ్య,చీకుర్తి రమేష్ , మామిడిశెట్టి స్వామి,కుల పెద్ద మనుషులు గుర్రం రాజు, గుర్రం రమేష్ ,పెరుక పోశాలు, గాలి సమ్మయ్య,మేకల రాజేష్,ముసలి కనకయ్య, గాలి లక్ష్మణ్,పొలం రమేష్, మేకల సమ్మయ్య,ఖమ్మం సారయ్య,పొలం కృష్ణ,గుర్రం సంపత్,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, మహిళలు తదితరులు ఉన్నారు.



# డిసెంబర్ 7న ములుగులో మహా పడిపూజ

**- మహా పడిపూజ కమిటీ ఎన్నిక**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో వచ్చే డిసెంబర్ 7వ తేదీన రామాలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం ములుగు అయ్యప్ప స్వాములు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కమిటీని రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, మధు,శ్రీను,అధ్యక్షుడిగా దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పొడాల ఓం ప్రకాష్,దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి,రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా విగ్నేశ్వర చారి,బోడ కుమారస్వామి, కోశాధికారిగా రుద్రోజు ఆనంద్ చారి,మీడియా ఇంచార్జిగా, నేతావత్ సుధాకర్,సంగ రంజిత్ లను నియమించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.



# నామినేషన్ వేసే అభ్యర్థులు నూతన అకౌంట్ ను తీసుకోవాలి

**జనగామజిల్లాప్రతినిధి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు సంబంధిత మండలంలో కానీ, జిల్లాలో ఎక్కడైనా బ్యాంక్ అకౌంట్ ను ప్రారంభించవచ్చును. సహకార బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులతో పాటు ఏ బ్యాంకులోనైనా అకౌంటును ప్రారంభించవచ్చని, అభ్యర్థి ప్రస్తుతం ఉన్న తన బ్యాంక్ అకౌంట్ ను ఎన్నికల అవసరాల కోసం ఉపయోగించరాదని, సేవింగ్స్ అకౌంట్ ఉన్న బ్యాంకు లోనే కొత్తగా కరెంట్ అకౌంట్ కూడా తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

# ఎన్నికల భద్రతపై జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ఆకస్మిక పర్యటన

**నామినేషన్ కేంద్రాల తనిఖీ, పోలీసులకు కీలక సూచనలు**



**ప్రజాజ్యోతి రేగొండ నవంబర్ 28:** గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రేగొండ మండలంలో భద్రతా పరిస్థితులను కట్టుదిట్టం చేయడానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ శుక్రవారం ఆకస్మిక పర్యటన నిర్వహించారు. మండలంలోని అనేక నామినేషన్ కేంద్రాలను సందర్శించి, నామినేషన్ స్వీకరణ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులతో, పోలీసు సిబ్బందితో సమావేశమై ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా ప్రత్యేక సూచనలు జారీ చేశారు.నామినేషన్ **కేంద్రాల తనిఖీ – కఠిన సూచనలు**ఎస్పీ సంకీర్త్ గౌడ్ నామినేషన్ సెంటర్లను పరిశీలించిన సందర్భంగాలి నామినేషన్ల స్వీకరణలో పారదర్శకత, నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.– కేంద్రాల వద్ద ఏర్పాట్లను బలోపేతం చేసి, అభ్యర్థులు%–%పార్టీ కార్యకర్తలు–ఓటర్ల రాకపోకలు సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ రహదారి చెక్‌పోస్టుల వద్ద పర్యవేక్షణరేగొండ మండల కేంద్రంలోని జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను స్వయంగా సందర్శించి పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీలి ఎన్నికల సమయంలో వాహనాల తనిఖీలు, నగదు–మద్యం–అక్రమ సామగ్రి రవాణా నిరోధానికి అదనపు చర్యలు తీసుకోవాలని అన్నారు.లి అనుమానాస్పద వ్యక్తులు, గుంపుల కదలికలపై నిత్యం నిఘా కొనసాగించాలని ఆదేశించారు.రేగొండ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంతరువాత రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ సంకీర్త్ గౌడ్ మాట్లాడుతూ"జిల్లాలో ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా జరిగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాం. చట్టవ్యతిరేక చర్యలకు ఏ మాత్రం సహనంలేదు" అని స్పష్టం చేశారు.అదేవిధంగా,మీడియా ప్రతినిధులు ధృవీకరించిన సమాచారం మాత్రమే అందించి, పోలీస్ శాఖకు సమయానుకూలంగా సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. **అక్రమాలపై కఠిన చర్యలు:**ఎస్పీ హెచ్చరిస్తూ– గ్రామాల్లో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను త్వరలోనే పూర్తిగా అరికడతామని,–జిల్లాలో గంజాయి, గుడుంబా, మాదక ద్రవ్యాలపై శూన్య సహన విధానం అమలు చేస్తున్నామని,ఇలాంటి అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ పర్యటనలో గణపురం సర్కిల్ సీఐ కరుణాకర్ రావు, రేగొండ ఎస్సైలు రాజేష్, సాయి, త్రిలోక్ నాథ్ రెడ్డి లు, అలాగే పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు సర్పంచ్, వార్డు సభ్యుల జోరు

**పర్వతగిరి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీసర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలోభాగంగారెండవరోజువరంగల్‌జిల్లాపర్వతగిరి మండలంలోని 33 గ్రామ పంచాయతీ లలో ఎంపిడిఓ శేషు వివరాల ప్రకారం (42) సర్పంచ్ అభ్యర్థులు (65) వార్డ్ సభ్యులకు నామినేషన్ లు దాఖలైనట్లు తెలిపారు.

# మద్యం సేవించడం ప్రమాదకరం ప్రజలకు విద్యార్థుల సందేశం

**- పర్వతగిరి మోడల్ స్కూల్,జూనియర్ కాలేజ్ విద్యార్థుల వీధి నాటక ప్రదర్శన**




**పర్వతగిరి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మద్యం సేవనంతో వ్యక్తికి, కుటుంబానికి కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేసేందుకు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో వీధి నాటకంగా మైం ప్రదర్శన నిర్వహించారు. గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఈ సందేశాత్మక కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రదర్శనలో మద్యం సేవించడం కారణంగా వ్యక్తి ఆరోగ్యం దెబ్బతినడం, కుటుంబ శాంతి చెదరటం, ఆర్థిక నష్టం, పిల్లల భవిష్యత్తు పాడవడం వంటి విషయాలను హృదయాన్ని తాకే విధంగా చూపించారు. మద్యం వ్యసనం వల్ల వచ్చే కుటుంబ కలహాలు, సామాజిక అవమానాలు, నేరాలు వంటి అంశాలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ అధ్యాపకులు మాట్లాడుతూ, యువత మద్యం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజం ఆరోగ్యకరమైన జీవనానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విశేష అభినందనలు తెలిపారు.

# నీతి నిజాయితీ పోరాట పటిమ కలిగిన వారికే ఓటర్లు పట్టం కట్టాలి

**ఎం సి పి ఐ (యు) బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి**

**జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**వర్ధన్నపేట, నవంబర్ 28, (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అవగాహన కలిగి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే అభ్యర్థులకే ఓట్లు వేయాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ (యు) బలపరిచిన సర్పంచ్ వార్డు మెంబర్ల అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.ఎం సి పి ఐ (యు) వరంగల్ డివిజన్ కమిటీ సమావేశం కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన వర్ధన్నపేట లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓట్లు సీట్లు అధికారం కోసం ఎంతకైనా దిగజారుతున్నాయని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఈ క్రమంలో గ్రామాల్లో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల అభివృద్ధికి కనీస నిధులు కేటాయించకపోవడంతో గ్రామీణ ప్రజానీకం అనేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో పాలక పార్టీలపై పోట్లాడి నిధులు సాధించి గ్రామాన్ని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో తీసుకెళ్లగలిగే సమర్థులైన అభ్యర్థులను సర్పంచ్ వార్డు మెంబర్లుగా గెలిపించే విధంగా ఓటర్లు ఆలోచించాలని అందులో భాగంగా నీతి నిజాయితీ విలువలకు పోరాట పటిమకు నిలువుటద్దంగా నిలిచే ఎంసి పి ఐ యు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాయపర్తి వర్ధన్నపేట గీసుకొండ సంగెం మండలాల్లో పోటీ చేసే గ్రామాలను వార్డులను గుర్తించి అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి డివిజన్ కార్యదర్శి మంద రవి డివిజన్ నాయకులు గూడ సురేష్ సోమిడి రవి శివ కుమారస్వామి యమునా లక్ష్మి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ కాలయాపన

**ఆందోళన చేపట్టి ఓసీ 2ను ముట్టడించిన బాధితులు**

**సంఘీభావం తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆకుదారి వాడ, ఫకీర్ గడ్డ, హనుమాన్ నగర్, మదీనా నగర్, శాంతినగర్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా విఫలమైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం సింగరేణి సంస్థ భూ నిర్వాసితులు నష్టపరిహారం చెల్లించాలంటూ ఓసీ 2 ప్రాజెక్టును ముట్టడించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సింగరేణి సంస్థ చైర్మన్ తో మాట్లాడి భూ నిర్వాసితులకు రూ. 25 కోట్లు మంజూరు చేయించారని, ఇంతవరకు ఆ డబ్బులను భూ నిర్వాసితులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మూడు నెలల్లో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం..వాటిని ఇంతవరకు చెల్లించకపోవడంతో భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుంటే ఓసీ 2ను అడ్డుకుంటామని, నిరవధిక సమ్మెను చేపడుతామని బుర్ర రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర మనోజ్, బుర్ర వేణు, బుర్ర రాజయ్య, విశాల్, తిరుపతి నాయక్, భీమనపల్లి మహేందర్, విస్లావత్ సమ్మయ్య, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# జోరుగా సర్పంచ్, వార్డ్ మెంబర్ లకు నామినేషన్లు




**వర్ధన్నపేట నవంబర్ 28, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతలో భాగంగా నామినేషన్ దాఖలు ప్రక్రియకోలాహలంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పదవికి కౌడగాని రాజేష్ ఖన్నా శుక్రవారం ల్యాబర్తి నామినేషన్ కేంద్రంలో తన అభ్యర్థిత్వ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా అధికారులు మండలంలోని 18 గ్రామాలను ఏడు క్లస్టర్లుగా విభజించారు.

# ములుగులో వేస్ట్ టూ వెల్త్ ఎగ్జిబిషన్

**- వేస్ట్ వస్తువులతో ఆదాయాన్ని సంపాదించాలి**

**- రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బోస్కే విద్యాసాగర్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ %ములుగు జిల్లా పరిధిలో తేదీ 28.11. 2025 రోజున బాలికల ఉన్నత పాఠశాల ములుగు నందు “వేస్ట్ టూ వెల్త్” ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి సుమారుగా 30 పాఠశాలలు వేస్ట్ పదార్థాలతో పనికి వచ్చే, అలంకరణగా ఉపయోగపడే ఇంటిలో అలంకరణకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది.ఈ ప్రదర్శనలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బోస్కే విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ..మన పరిసరాలలో ఇంట్లో ఏర్పడే (చెత్త)వేస్ట్ నుండి ఉపయోగ కరమైన వస్తువులను తయారుచేసే,పర్యావరణాన్ని కాపాడాలని,పొల్యూషన్ ను తగ్గించి వేస్ట్ నుండి ఆదాయాన్ని సంపాదించ వచ్చని తెలిపారు ఈ ఎగ్జిబిషన్లో మొదటిబహుమతి బండారుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు, ద్వితీయ బహుమతిగా పస్రా ఉన్నత పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతిగా ములుగు మైనారిటీ స్కూల్ విద్యార్థులకు నగదు బహుమతులను పొందటం జరిగింది.వీటితో పాటు మూడు కన్సోలేషన్ బహుమతులను కేజీబీవీ తాడ్వాయి,జడ్పీ హైస్కూల్ పత్తిపల్లి,సాధన పాఠశాల విద్యార్థులు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు టి.పుష్ప, ఎఫ్ పిఎస్ టీములుగు జిల్లా అధ్యక్షుడు సిరుప సతీష్ కుమార్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్పూరులో ఐ.కే.పి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :** శుక్రవారం



చిల్పూర్ మండలం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ పరిశీలించి కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం చిల్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తు ల గురించి రివ్యూ చేసారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణలి**
**ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి**
**-తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ**
**డబ్బు ,మద్యం పంపిణీ చేస్తే కఠిన చర్యలు: నెక్కొండ సిఐ శ్రీనివాస్**
**చెన్నారావుపేట మండలంలో ఎన్నికలకు తగిన ఏర్పట్లు చేస్తున్నం: ఎంపీడీవో వెంకట శివానంద్**
**మండలంలోని అన్ని గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తాం: ఎస్సై రాజేష్ రెడ్డి**



**చెన్నారావుపేట నవంబర్ 28 ( ప్రజా జ్యోతి):** మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్అధికారులు, రూట్ అధికారులు, జోనల్ అధికారులకు శిక్షణ చెన్నారావుపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షతన శిక్షణ సమావేశం జరిగింది.మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు ఎన్నికల శిక్షణ ఇచ్చారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో వెంకట శివానంద్ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది చేపట్టాల్సిన చర్యలను సమగ్రంగా విశదీకరించారు.మొదట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ ప్రసంగిస్తూ, గ్రామపంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి మూలస్తంభం అని, ప్రతి ఓటరుకు ఓటు హక్కు పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి శిక్షణ, బూత్ వారీగా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల సమీకరణపై అధికారులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు, ఎన్నికల కోడ్ అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి, కార్యకర్త, ఓటరు తప్పనిసరిగా ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ప్రతి గ్రామంలో రాజకీయ ప్రేరేపణ లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలాచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.సమావేశంలో నెక్కొండ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, చట్టవ్యవస్థ పటిష్టంగా నిర్వహించడానికి అన్ని పోలీసు బలగాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఎన్నికల కాలంలో ఎటువంటి అక్రమ చర్యలు, బెదిరింపులు, మూక దాడులు, మద్యం పంపిణీ, డబ్బు పంపిణీ వంటి వాటిని తీవ్రంగా అణచివేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, స్ట్రైకింగ్ ఫోర్సులు, రాత్రి పహారాలు తదితర అంశాలపై వివరించారు. ఎంపీడీవో వెంకట శివానంద్ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, ప్రతి గ్రామంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రాథమిక, తుది ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, సిబ్బంది నియామకాలు, అవసరమైన సామగ్రి పంపిణీ వంటి అంశాలపై తగిన ఏర్పాట్లు చేసామన్నారు.ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.మాస్టర్ ట్రైనర్గా పాల్గొన్న పిన్నింటి బాలాజీ రావు ఎన్నికల ప్రక్రియ, స్టేజి వన్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలు, నామినేషన్ ప్రక్రియ, అధికారులు తీసుకోవాల్సిన వివిధ చర్యలపై సమగ్రంగా వివరించారు.. ఎలాంటి సమస్య వచ్చినా నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా పరిష్కరించుకోవాల్సిన విధానం గురించి కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ విభాగాల అధికారులు, పోలింగ్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వంగపహాడ్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం


## ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్‌పర్తి,నవంబర్-28(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హసన్‌పర్తిమండలం వంగపహాడ్ గ్రామంలో మరుపాక అనిత%-%శివ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వంచే మంజూరైన ఆర్థికసహాయంతో నిర్మించిన కొత్త గృహనికి వినూత్న రీతిలో గృహప్రవేశం చేశారు. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలతో ఇంటిని అందంగా అలంకరించారు.గృహప్రవేశ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం దంపతులకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు విస్తృతంగా నిధులు కేటాయించడం వల్ల వేలాది కుటుంబాల కల నెరవేరుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా సాగాలని సూచించారు. గ్రామం పర్యటించిన ఎమ్మెల్యే, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గృహప్రవేశం చేసిన అనిత-శివ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి, అశోక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథకు మంచి నీటిటి బిల్లు వసూలు

**పర్వతగిరి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ తాగు నీరు అందించేందుకు పైపులైన్ ఏర్పాటు చేశారు. ప్రజలకు ఉచితంగా శుద్ధి చేసిన తాగు నీరు ఇవ్వాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఇంటికి నల్లాలు ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేశారు. అయితే అధికారుల అత్యుత్సాహం ఏమో తెలియదు కానీ, ఇప్పుడు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరు అందిస్తున్నందుకు బిల్లు వసూలు చేస్తున్నారు. ఏడాదికి రూ. 360 చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. **పర్వతగిరిలో ఆగని వసూళ్లు :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీకి ఎలాంటి బిల్లు పెండింగ్ ఉండొద్దనే నిబంధన ఉంది. ఈక్రమంలో వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరు అందిస్తున్నందుకు బిల్లు వసూలు చేస్తున్నారు. నామినేషన్ దాఖలు చేయాలని ఆశావహులు నో డ్యూస్ సర్టిఫికేట్ కోసం వెళ్తే కచ్చితంగా నల్లా బిల్లు చెల్లించాల్సిందే అంటూ వసూలు చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరు ఉచితంగా ఇస్తున్నారని అడిగితే మరమ్మతు చేయించడం వంటి పనుల కోసం తప్పకుండా నల్లా బిల్లు చెల్లించాల్సిందే అని గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు చెబుతున్నారు. అసలు మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా తాగు నీరు ఇవ్వాలని ఉండగా, అధికారులు మాత్రం ముక్కు పిండి బరాబర్ బిల్లు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసలు మిషన్ భగీరథ పథకం ద్వారా అందించే తాగునీటికి బిల్లు వసూలు చేయాలో వద్దో చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. **మిషన్ భగీరథ ఏఈ వివరణ :** నల్లా బిల్లు వసూలు చేస్తున్న విషయంపై మిషన్ భగీరథ ఏఈ వివరణ కోరగా.. ప్రతి ఇంటికి ఉచితంగానే తాగు నీరు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఎవరి వద్ద నుంచి ఒక్క పైసా కూడా వసూలు చేయడం లేదని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పర్వతగిరి కార్యదర్శి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు కావొచ్చని బదులిచ్చారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

## రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి



**మల్హర్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో శుక్రవారం కుంభం రాజి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట జిల్లా రెడ్డి గాండ్ల సంఘం అధ్యక్షులు అయిత కరుణాకర్ రెడ్డి ,బాపు రెడ్డి , పోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూలే వర్ధంతి వేడుకలు



**శాయంపేట నవంబర్ 28 ప్రజాజ్యోతి :** విద్యతో బడుగు బలహీన వర్గాల ప్రజల్లో మహాత్మ జ్యోతిరావు పూలే వెలుగులు నింపాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య సమానత్వం న్యాయం నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకం అని విద్యా వెలుగులతోనే ప్రతి ఒక్కరికిసామాజిక సమానత్వం అందుతుందని నమ్మిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ బీసీ బడుగు బలహీన వర్గాల పిల్లల చదువు కోసం అనేక సౌకర్యాలు పాఠశాలలో కల్పిస్తుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి అబ్బు ప్రకాశ్ రెడ్డి చిట్టి రెడ్డి రాజిరెడ్డి చిందం రవి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు నామినేషన్ల దాఖలు

## తిమ్మాపూర్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేస్తున్న అభ్యర్థి వీరమల్ల సరోజన



**ఎల్కతుర్తి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వీరమల్ల సరోజన శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును సరోజన తెలిపారు. గ్రామంలో నూతన లైబ్రరీ, సీసీ రోడ్ల విస్తరణ, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి పలు ప్రాధాన్య కార్యక్రమాలను ప్రత్యేక దృష్టితో అమలు చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజల అవసరాలను ముందుంచి అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, ఏనాడు లేని విధంగా తిమ్మాపూర్ ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని ఆమె ఇచ్చారు. గ్రామంలో శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు పల్లె ప్రగతి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం స్వచ్ఛ గ్రామం హరిత గ్రామం లక్ష్యాలతో విస్తృతంగా చెట్ల నాటడం వంటి కార్యక్రమాలను చేపడతామన్నారు. గ్రామంలో యువత కోసం క్రీడా సదుపాయాలు మహిళల కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం వృద్ధులు మరియు వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ చర్యలు అమలు చేస్తామని కూడా తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు కార్యక్రమాలన్నింటికీ హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో అందిస్తారని నమ్మకం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సత్ఫలితాలు అందిస్తారని సరోజన ఈ సందర్భంగా పేర్కొన్నారు

# మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ నియంత్రణ చట్ట కమిటీ సమావేశం

## వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య అధ్యక్షతన

**హనుమకొండ నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**
హనుమకొండ జిల్లా లో శుక్రవారంమెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ గర్భస్రావ నియంత్రణ చట్ట కమిటీ సమావేశం వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య అధ్యక్షతన డీఎంహెచ్వో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో అనుమతి పొందిన ఆసుపత్రుల్లో జరుగుతున్నటువంటి అబార్షన్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను చర్చించడం జరిగింది. అబార్షన్లు ఎక్కువగా నమోదవుతున్నటువంటి హాస్పిటల్ ల లో ఆడిట్ నిర్వహించాలని, నమోదు చేస్తున్న కారణాలను పరిశీలించాలని, ఆర్ఎంపీలను ఈ విషయంలో ఎక్కువగా మానిటరింగ్ చేయాలని, సభ్యులు సూచించారు. 12 నుండి 20 వారాల వరకు ఒక గైనకాలజిస్ట20- 24 వారాల వరకు ఇద్దరు గైనకాలజిస్టుల పర్యవేక్షణలో చట్టంలో పేర్కొన్న కారణముల ప్రకారం అనుమతి పొందిన ఆసుపత్రిలో నిర్వహించ వచ్చునని ప్రైవేట్ ఆస్పత్రులకు 24 వారాల పైబడినవారు వగర్భస్రావానికి వచ్చినట్లయితే వారిని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి రెఫర్ చేయాలని, ముగ్గురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డు పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల ఎంటీపి కిట్ లు ఎలాంటి పర్యవేక్షణ లేకుండా గైనకాలజిస్టుల సూచన లేకుండా సొంతంగా కూడా వినియోగిస్తున్నారని, దీనివల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని అందువలన డ్రగ్ కంట్రోల్ అథారిటీ సహకారంతో వీటి వినియోగాన్ని నియంత్రించాలని, ఎంపిపి కిట్స్ డిస్ట్రిబ్యూటర్ లపై నిఘా ఉంచేలా చూడాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ వారని కోరాలని సభ్యులు సూచించారు. అబార్షన్ల విషయంలో అవగాహన



కలిగించేందుకు , నిఘా ఉంచేందుకు క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు భరోసా , గ్రామ సహాయక సంఘాలు మహిళ శిశు సంక్షేమ శాఖలను భాగస్వాములు చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ఏంటీపి చట్టం సురక్షితమైన గర్భస్రావ సేవలను అందించేందుకు, అసురక్షిత గర్భస్రావాల వల్ల కలిగే మాతృ శిశు మరణాలను తగ్గించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనుమతి పొందిన ఆసుపత్రులు తాము చేసే ప్రతి అబార్షన్ కు సంబంధించిన రికార్డులను నమోదు చేసి రిపోర్టులను ప్రతి నెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఈ కమిటీ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి , కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాధిక, డాక్టర్ కే రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మహేష్, డివిజనల్ పంచాయతీ అధికారిగంగాభవాని,ఎఫ్ఎంఎం స్వచ్ఛంద సంస్థ నుండి శ్రీకాంత్, మాత శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ అధికారి జి ప్రసన్నకుమార్, డెమో వి అశోక్ రెడ్డిపాల్గొన్నారు.

# కేయూలో రక్తదాన శిబిరం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 28, (ప్రజా జ్యోతి):**
కాకతీయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ప్రముఖులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి శిబిరాన్ని ప్రారంభించారు. కళాశాల కళల విభాగం ప్రిన్సిపాల్, కే.యూ.సి. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాల్గొని విద్యార్థులను రక్తదాన మహోత్సవం వైపు ప్రోత్సహించారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి రక్తం దానం చేసిన ప్రతి దాతకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. యువతలో సేవాభావం పెరుగుతున్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింద ని అన్నారు.




# బిజెపి కార్యకర్తల సన్నాక సమావేశం

**శాయంపేట నవంబర్ 28 ప్రజా జ్యోతి :**



స్థానిక ఎన్నికల నేపథ్యంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాక సమావేశనికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి పాల్గొని మాట్లాడుతూ మూడవ విడతగా శాయంపేట మండలంలో జరగనున్న స్థానిక సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామపంచాయతీకి వచ్చే నిధులలో ఎక్కువ మొత్తం బిజెపి కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తున్నాయి అన్నారు.గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని గ్రామాల అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే నినాదంతో ముందుకు వెళుతుంది కనుక బిజెపి అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయల్ని నిర్వీర్యం చేసి ఇన్ని రోజులుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఈరోజు స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తుంది కనుక ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప,జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుప, మామిడి విజయ్, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్, మోత్కూరి సత్యనారాయణ, యువర్ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్,లడే శివ, దళిత మోర్చ మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శులు మేకల సుమన్, వంగరి శివ, కోశాధికారి కుక్కల మహేష్,ఎర్ర రాకేష్ రెడ్డి, భూత్ అధ్యక్షులు, వంగాల భాస్కర్ రెడ్డి, పున్నం సాంబయ్య, పెద్దిరెడ్డి సీతారాం రెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి, మూడెడ్ల పైడి, మంద మధు, చెక్క దినేష్, కొంగరి సుధాకర్, మైల ప్రమోద్, కన్నెబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణలు చెప్పాలి



**శాయంపేట నవంబర్ 28 ప్రజాజ్యోతి:**
రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే భే షరతుగా నల్గొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ కు క్షమాపణలు చెప్పాలని మండల కేంద్రంలో పద్మశాలి కులస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర సాంబయ్య విలేకరులతో మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు అగ్రకుల అహంకారంతో బీసీ పద్మశాలీలను అణగా తొక్కుతున్నారని తాతలు ముత్తాతలు చేసిన సేవను గుర్తించి డిసిసి అధ్యక్ష పదవి కైలాస్ ను వరించిందని పదవి కేటాయింపులో భాగంగా జిల్లా మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా గౌరవంగా కలవడానికి కైలాస్ తన అనుచరులతో మంత్రి చాంబర్ వెల్లగా బయటనే ఉంచి ఎవడు రా నీకు డిసిసి అధ్యక్ష పదవి ఇచ్చినారని ఆ పదవి నుండి నిన్ను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి కి లేఖ రాస్తానని నిన్ను కలిసేది లేదు వెళ్ళిపో అంటూ ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడిన అగ్రకుల అహంకారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చర్యను రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి లు అందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ పన్న కైలాస్ కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో అగ్రకుల అహంకారి రెడ్లు తెలంగాణలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు.భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా అగ్రకుల అహంకార రెడ్లు ఎక్కడ నుండి ప్రజాప్రతినిధులుగా పోటీ చేసిన ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వనం దేవరాజు చిందం రవి దిడ్డి ప్రభాకర్ బూర లక్ష్మీనారాయణ రంగు ఐలుమల్లు భాసని విద్యాసాగర్ వాలుపదాసు చంద్రమౌళి తుమ్మ ప్రభాకర్ గొట్టిముక్కుల రమేష్ దిండిగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.